


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

23 ఆదివారం ఆగస్టు 2026 | పేజీలు: 3


## డిప్యూటీ సీఎం చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్



**నలగొండ-ఆగస్టు 22 ( సత్య నిష్ట):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అవార్డుల ప్రదానోత్సవం ఐఏఎస్ ఆఫీసర్స్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఫోటో జర్నలిస్టులకు అవార్డులు రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ది హాన్స్ ఇండియా ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇండియా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, జాతీయస్థాయి మీడియా ఎడిటర్ల చేతుల మీదుగా అవార్డు స్వీకరణ ఫోటో జర్నలిజంలో ప్రతిభకు రాష్ట్రస్థాయి గుర్తింపు రావడం పట్ల శ్రీనివాస్ గౌడ్‌కు పలువురి అభినందనలు తెలిపారు.

# బాలల హక్కుల పై అవగాహన

- **జిల్లా జడ్జి లక్ష్మీ శారద, జిల్లా కలెక్టర్ తేజస్**





**సూర్యాపేట (సత్యనిష్ట స్టేట్ బ్యూరో గౌస్)** సమాజంలో చిన్నారులకు సురక్షితమైన, స్వేచ్ఛాయుతమైన వాతావరణాన్ని కల్పించాల్సిన కనీస బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి, జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) చైర్‌పర్సన్ పి.లక్ష్మి శారద స్పష్టం చేశారు. శనివారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం సమావేశ మందిరంలో. డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు (జిల్లా బాలల పరిరక్షణ అధికారులు) నిర్వహించిన ఒక రోజు అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహలతో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పి.లక్ష్మి శారద మాట్లాడుతూ.ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అత్యంత కీలకమైన దశ అని పేర్కొన్నారు. ఈ దశలో పిల్లలకు కేవలం తిండి, నిద్ర, చదువు మాత్రమే సరిపోవని.. వారి మానసిక, భావోద్వేగ ఎదుగుదలకు తగిన ప్రేమ, సంరక్షణ, సమాన అవకాశాలు అందించాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన విద్యాహక్కు, ఆరోగ్యం, రక్షణను ప్రతి బాలుడికి అందేలా చూడాలన్నారు. చిన్న వయసులోనే ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని కోరారు. అదే సమయంలో మగపిల్లలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వారి సమస్యలను తెలుసుకుని తగిన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు.

**పాఠశాలల్లో నమ్మకమైన వాతావరణం ఉండాలి..**

బడిలో విద్యార్థులు తమ సమస్యలను భయం లేకుండా ఉపాధ్యాయులతో పంచుకునేలా నమ్మకమైన వాతావరణాన్ని సృష్టించాలని జడ్జి సూచించారు. సమాజంలో ఉన్న దురాచారాలు, వేధింపుల నుంచి పిల్లలను కాపాడటంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని స్పష్టం చేశారు.

**పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం ఎక్కువ: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. బడులు, వసతి గృహాల్లో పిల్లల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థుల ఆలోచనా విధానం రూపుదిద్దుకునే దశ అని.ఈ సమయంలో వారిపై సోషల్ మీడియా, ఇంటర్నెట్ ప్రభావం పడకుండా ఉపాధ్యాయులు గమనించాలని సూచించారు. తరగతి గదుల్లో  హింస, వేధింపులు వంటి వాటిని గుర్తించి బాధితులకు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. పాఠశాల ప్రార్థనా సమయాల్లో మాట్లాడే అవకాశం ఇవ్వడం, వివిధ బాధ్యతలు అప్పగించడం ద్వారా పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, గురుకులాల ఒప్పందం ప్రకారం ఎంపిక చేసిన ఉపాధ్యాయులను చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా గుర్తిస్తూ ఈ అవగాహన సదస్సులునిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

డ్రగ్స్ కల్చర్‌కు దూరంగా ఉండాలి జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ ద్వారా మహిళలు, చిన్నారుల రక్షణ కోసం పోలీస్ భరోసా, పోలీస్ అక్క, షీ టీమ్స్ వంటి అనేక కార్యక్రమాలు విజయవంతంగా నడుస్తున్నాయని వివరించారు. చిన్నారులు ఎలాంటి వ్యసనాలకు, డ్రగ్స్‌కు లోనుకాకుండా జాగ్రత్తపడితేనే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని హితవు పలికారు. ఈ సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ సెక్రటరీ ఫార్హీన్ కౌసర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి మమత, జువెనైల్ జస్టిస్ బోర్డ్ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ అపూర్వ రవళి, జిల్లా అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రవికుమార్, సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎం. స్రవంతి, డీడబ్ల్యూఓ నరసింహారావు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్‌లకు సుప్రీం కోర్ట్ గుడ్ న్యూస్

**న్యూఢిల్లీ – ఆగస్టు  22(సత్యనిష్ట)**

పెన్ను పట్టిన,వీడియో కెమెరా పట్టి తమ విధులు రోజు వారి వార్త, న్యూస్ ప్రసారాలు నిర్వహిస్తున్నా వారందరు జర్నలిస్ట్ లిస్టులే.!!సుప్రీం కోర్ట్

ఇకపై కావాలనే కక్ష్య తో రాజకీయ నాయకులు,అక్రమ సంపాదన దందాలు చేసే వారు,వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్ళ బాగోతలపై నిజాలను నిర్భయంగా వార్త రాసిన, న్యూస్ ప్రసారాలు చేసిన జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు చెల్లనేరావు:సుప్రీం కోర్ట్



శాటిలైట్ ఛానెల్స్,యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్,ప్రింట్ మీడియా సంస్థల్లో పని చేసే జర్నలిస్ట్ లు ఆయా సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారు అక్రమ కేసుల లేక నిజ నిరూపణ కేసుల అనేది ఆయా సంఘాల ద్వారా పరిష్కారం కొరకు 7రోజుల్లో నిర్ణయం తీసుకున్నే హక్కులు జర్నలిస్ట్ సంఘాలకే ఉంటుందని, వాళ్ళను కాదని అక్రమ కేసులు పెట్టిన వాళ్ళపై,అట్టి పోలీస్ లపై వేట తప్పదు:సుప్రీం కోర్ట్.

## కామల్ల నవీన్ మృతి పార్టీకి తీరని లోటు



**సత్య నిష్టం ఆర్ సి హుజుర్నగర్**

సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్ టి యు జిల్లా నాయకులు కామ్రేడ్ కామళ్ళ నవీన్ మృతి పార్టీ కి తీరని లోటు అని ఆ పార్టీ నాయకులు పలువు రు అన్నారు శనివారం ఆయన గుండె పోటు మృతి చెందటం తో ఆయన మృత దేహాన్ని సందర్శించి అనంతరం వారు మాట్లడుతూ నవీన్ పిడిత పేద ప్రజల సమస్య లపై కార్మికుల సమస్య లపై నిరంతరం పోరాటం సాగించారు అని ఆయన లేని లోటు నేడు పార్టీ కి తీరని లోటు అని అన్నారు అనంతరం మృత దేహం పై పూల మాలల వేసి నివాళులు అర్పించిచారు ఈ కార్యక్రమం లో ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఎ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ వెలిదండ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కామళ్ళ శ్రీనివాస్, ఐఎఫ్‌టి యు జిల్లా కమిటీ సభ్యులు దుర్గా ప్రసాద్, గుంజ నరసింహారావు, గండికో ట కొండలు, సీపీఐఎంఎల్ న్యూడెమో క్రసీ గ్రామ నాయకులు చణగాని పెద్ద సాంబయ్యా, చింతమల్ల అంజయ్యా, అరుణోదయ జిల్లా నాయకులు గండు నగేష్,వి.నరేష్,గండు రాంబాబు ,గండు మల్లయ్య, పర్వతాలు,చామకూరి వెంక య్య, కామళ్ళ ఆంథోనీ పాల్గొన్నారు.

## ఘనంగా హీరో చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు



సత్య నిష్ఠం ఆర్ సి హుజూర్నగర్

మండల పరిధిలోని అబ్బీ రెడ్డి గూడెం గ్రామం లో శనివారం చిరంజీవి వేడుకలను ఆ గ్రామ యూత్ సభ్యులు షేక్ దావాజీ గోలి హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో విద్యార్థుల కు పెన్నులు నోట్ పుస్తకాలు బహుకరించరు అనంతరం పలువురు మాట్లడుతూ గ్రామం లో ప్రతి సంవత్సరం మెగాస్టార్ పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం అభినందనియం అని అన్నారు అంతే కాకుండా పుట్టినరోజు వేడుకలో విద్యార్థుల కు సహాయం చేయటం గొప్ప విషయం అని కొనియాడారు అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేసారు ఈ కార్యక్రమం లో మండల చిరంజీవి యూత్ అసోసియేషన్ తరపున మండల యూత్ అధ్యక్షులు కొండ సైదులు గారు, గౌరవ అధ్యక్షులు తోడేటి వెంకటేశ్వర్లు .ఈ కార్యక్రమంలో అబ్బిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ ఎడవల్లి కమలమ్మ గారు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దస్తగిరి గ్రామ పెద్దలు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి జానీ పాషా మరియు పాఠశాల ఉపాధ్యాయులు సైదిరెడ్డి శ్రీనివాస్ రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి పలువురు పాల్గొన్నారు

## రత్నవరం గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కోదాడ - ఆగస్టు 22 (సత్యనిష్ఠ)** సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కలకొండ గురవయ్య అనారోగ్యం తో మృతి చెందారని తెలిసి, కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ రత్నవరం గ్రామానికి చేరుకుని గురవయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబాని కి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గురవయ్య మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్న బొల్లం మల్లయ్య యాదవ్, ఆయనతో ఉన్న అను బంధాన్ని, ప్రజా జీవితంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.గురవయ్య కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, కష్టకాలంలో కుటుంబా నికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గురవయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వీర గోవిందు, గ్రామ శాఖ వెంకటేశ్వర్లు.కన్యబోయిన వెంకటేశ్వర్లు తదితర నాయకులు, కార్య కర్తలు, గ్రామ ప్రముఖులు, స్థానిక ప్రజలు పాల్గొని కలకొండ గురవయ్యకు ఘనంగా నివాళులర్పించారు. కలకొండ గురవయ్య మృతిపట్లరత్నవరం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఉచిత క్యాంపులు ఏర్పాటు అభినందనీయం

- **ఐఎంఏ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు**
- **ఘనంగా శ్రీ సత్యావతి ఆసుపత్రి వార్షికోత్సవం**



**నల్లగొండ- ఆగస్టు 22 (సత్య నిష్ఠ)** మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఉచిత క్యాంపులు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు పేర్కొన్నారు. నాలుగో వార్షికోత్సవం సందర్భంగా శనివారం నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డు శ్రీ సత్యావతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన మహిళలకు ఉచిత క్యాన్సర్ క్యాంప్, రక్తదాన శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. సత్యవతి హాస్పిటల్ లో ప్రతి సంవత్సరం మోకాళ్ళ చిప్ప మార్పిడి చికిత్స చేయడం ఎంతో గర్వకారణం అన్నారు. తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించే హాస్పిటల్ సత్యవతి హాస్పిటల్ అని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ఐఎంఏ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ప్రతి ఒక్కరు రక్తదానాలు చేయాలని సూచించారు. పదో వార్డు డివిజన్ కార్పొరేటర్ పిల్లి కృష్ణ మారాజు మాట్లాడుతూ గతంలో ఎంత చిన్న ప్రాబ్లం వచ్చిన చికిత్స కోసం హైదరాబాదుకు తరలించే వారిని ఇలాంటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి జిల్లా కేంద్రంలో ఏర్పాటు అయిన తర్వాత ఆ సమస్యలని తీరిపోయాయని అన్నారు. వార్షికోత్సవం సందర్భంగా నిరుపేద ప్రజలకు ఎలాంటి డబ్బు ఖర్చు లేకుండా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం సత్యావతి ఆసుపత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ రమేష్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ వైద్యం అందిస్తున్న సత్యవతి హాస్పిటల్ సిబ్బందికి యజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని రోగులకు మరింత వైద్య సేవలు అందించాలని సూచించారు. నాలుగు సంవత్సరాల కాలంలో సత్యవతి హాస్పిటల్ వైద్యంలో మరింత అభివృద్ధి చెందిందనిఅన్నారు. ఉచిత వైద్య శిబిరాలకు నీలగిరి ఐఎంఏ పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. రక్తదాన శిబిరానికి యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్త దానాలు చేశారు. ఉచిత క్యాన్సర్ క్యాంపు కు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ డైమండ్ మోహన్ రెడ్డి, శ్రీ సత్యావతి మల్టీ హాస్పిటల్ మేనేజర్ సురేపల్లి సత్యనారాయణ, ఆస్పత్రి డాక్టర్లు సురేపల్లి రాం మనోహర్, సంపద, చైతన్య, అశ్విని పిల్లల ఆసుపత్రి డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ గణేష్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వంగూరు లక్ష్మయ్య (పూల) గురుస్వామికి గురు పురస్కారం-2026 ప్రదానం




**కట్టంగూర్--ఆగస్టు 22(సత్య నిష్ఠ)** అయ్యప్ప తత్వాన్ని స్వీకరించి విస్తృతం చేసేందుకు పాటుపడుతూ ధార్మిక సేవ చేస్తున్న గురువర్యులకు మహాశాస్త్ర సేవా సంఘం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో గురు పురస్కారాలను ప్రధానం చేశారు. కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన సాయి మణికంఠ ఆలయ గురు స్వామి వంగూరు లక్ష్మయ్య(పూల గురుస్వామి) గురుస్వామిని ఈ అవార్డుకు ఎంపిక చేశారు. పూల గురుస్వామితోపాటు సతీమణి లక్ష్మిలకు గురు పురస్కారాన్ని శబరిమలై అయ్యప్ప స్వామి వంశస్తులైన పందల వంశీయుడు సురేష్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరై అవార్డును ప్రధానం చేశారు. ఈ అవార్డు కింద జ్ఞాపికను అందజేస్తూ శాలువాతో సత్కరించారు. వంగూరు లక్ష్మయ్య గురుస్వామి చిన్ననాటి నుండి ఆధ్యాత్మిక వాతావరణంలో పెరుగుతూ అయ్యప్ప స్వామి వారి దీక్షను అత్యంత భక్తిశ్రద్ధలతో స్వీకరిస్తున్న విషయం అందరికీ విదితమే. గురుపరంపరగా ఎంతోమంది అయ్యప్ప భక్తులను తీర్చిదిద్ది వారికి ధార్మిక విలువలను నేర్పించడమే కాకుండా, భక్తుల సహకారంతో కట్టంగూర్ ప్రాంతంలో అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేయించడంతోపాటు ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు, అయ్యప్ప భక్తి ప్రచారానికి, గురుపరంపర అభివృద్ధికి వారు చేసిన విశేష కృషిని గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మహాశాస్త్ర సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాజు గురుస్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సభలో పలువురు గురుస్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొని లక్ష్మయ్య గురుస్వామి దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హరిహరపుత్ర సేవా సమితి ప్రధాన కార్యదర్శి పెండోట సోము, కోశాధికారి పొట్టబత్తుల కృష్ణమూర్తి, ఆర్యన్ భజన్స్ పిల్లలమర్రి ఉపేందర్, వంగూరి మణికంఠ మిత్రులు పాల్గొన్నారు. పూల స్వామి గురు పురస్కారం అందుకోవడం పట్ల కట్టంగూరు సాయి మణికంఠ దేవాలయం చైర్మన్, మాజీ ఎంపీపీ జేల్లా ముత్తిలింగయ్య, కోశాధికారి గుడిపాటి శివప్రసాద్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, హరిహర పుత్ర సేవాసమితి అధ్యక్షుడు బజ్జూరి యాదయ్య తదితరులు శుభాభినందనలు తెలిపారు.

# రూపారెడ్డి హత్య ఘటనపై సమాజం ఆలోచించాలి

- విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు
- ఉపాధ్యాయుల భవిష్యత్తు భద్రత భద్రంగా ఉండాలి
- పిఆర్‌టియు తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిబాబు



నల్లగొండ -ఆగస్టు 22( సత్యనిష్ట)

రూపా రెడ్డి హత్య గురించి సమాజం ఒకసారి ఆలోచించాలని పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటనపై నిందితులను గుర్తించడంలో పోలీసుల నిబద్ధతను, పని నైపుణ్యాన్నిలి లిఅభినందిస్తూ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ ను ప్రత్యేకంగా కలిసిన సందర్భంగా పాఠశాల యాజమాన్యం. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను, విద్యార్థులను పరామర్శించిన బొమ్మపాల గిరిబాబు ఒక విద్యావేత్తగా, ఒక కుటుంబ సభ్యురాలిగా, సమాజంపై అవగాహన కలిగిన వ్యక్తిగా, ఉపాధ్యాయురాలిగా రూపారెడ్డి మంచి వ్యక్తిత్వం గల వారని ఆమె మృతి ఎంతో దిగ్భ్రాంతికి గురి చేసిందని బొమ్మపాల గిరిబాబు తెలియజేస్తూ, ఈ ఘటనకు సంబంధించి నిజానిజాలు పూర్తిస్థాయిలో వెలుగులోకి తీసుకురావడంలో జిల్లా పోలీసు యంత్రాంగం పనితీరు అభినందనీయమని తెలిపారు. ఈ ఘటనను కేవలం వ్యక్తి విషాదంగా చూసి మర్చిపోవద్దు అని సమాజానికి విజ్ఞప్తి చేశారు.విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించే బాధ్యత కలిగిన ఉపాధ్యాయులు ముందుగా ప్రశాంతమైన, గౌరవమైన, భద్రమైన వాతావరణంలో పని చేసే విధంగా సమాజంలో మార్పు రావాలని ఆకాంక్షించారు.

# హెజోల పరిశ్రమ ప్రమాదంలో చనిపోయిన కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని ధర్నా

- రెండు కోట్ల ఎనబై లక్షల నష్ట పరిహారం ప్రకటన
- హెజోల పరిశ్రమను మూసివేయాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం



భువనగిరి-- ఆగస్టు 22 (సత్యం ప్రతినిధి )

దోతిగూడెం సమీపంలోని హెజోల పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు ఐదు కోట్ల నష్ట పరిహారం ఇవ్వాలని ,నిత్యం ప్రమాదానికి కారణం అవుతున్న హెజోల పరిశ్రమను మూసివేయాలనీ సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. దొతిగూడెం గ్రామంలో ప్రమాదం జరిగిన హీజోల పరిశ్రమ ముందు స్థానిక గ్రామ ప్రజలను కలుపుకొని శనివారం రోజున సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. పరిశ్రమ యాజమాన్యం స్పందించకపోవడంతో పరిశ్రమ లోపలికి వెళ్ళే ప్రయత్నం చేయడంతో పోలీస్ లకు స్థానికులకు తీవ్ర తోపులాట జరిగింది. చివరికి జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు గారు ధర్నా వద్దకు వచ్చి 2 రెండు కోట్ల ఎనబై లక్షల రూపాయల నష్ట పరిహారం ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించినట్టుతెలియజేశారు. ఈ పరిశ్రమ ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశంలు మాట్లాడుతూ కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించడంలోయాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని,కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టి పరిశ్రమలు నిర్వహించడం దారుణమన్నారు. భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయకుండా లాభాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రమాదానికి పూర్తిస్థాయి బాధ్యత వహించి, విచారణ పూర్తయ్యే వరకు హెజోల పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేసి పరిశ్రమను మూసివేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా విచారించి, నిర్లక్ష్యానికి కారణమైన యాజమాన్యం, సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదంలో మరణించిన కార్మికుడి కుటుంబానికి రూ.5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం పూర్తిగా ఉచితంగా అందించాలని, వారికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్నాకు స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు గారు ధర్నా స్థలానికి ఋ్రా మధుసూదన్ రెడ్డి తో కలిసి వచ్చి మాట్లాడుతూ రెండు కోట్ల ఎనబై లక్షల రూపాయలు ఇచ్చే విధంగా యాజమాన్యం అంగీకరించినట్టు తెలియజేశారు. ఈ రోజు నుండి పరిశ్రమను మూసివేస్తున్నట్టు ప్రకటించారు. అందులో పనిచేస్తున్న 360 మంది కార్మికులకు పరిశ్రమ తెరిచేంత కాలం నెల నెల వేతలను ఇచ్చే విధంగా యాజమాన్యం అంగీకరించినట్టు తెలియజేశారు. ధర్నా వద్దకు ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్, పొల్యూషన్ అధికారులు , లేబర్ కమిషనర్, రెవెన్యూ అధికారులు వచ్చి జరిగిన ఘటనపై చర్యలకు ప్రభుత్వానికి నివేదిక పంపినట్టు తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జూవీ మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి జxుఖ మండల కన్వీనర్ మంచాల మధు, స్థానిక గ్రామ సర్పంచ్ యాట జంగయ్య, జూవీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, పగిళ్ళ లింగారెడ్డి,నాయకులు జగన్,లక్ష్మయ్య, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు ,వార్డు సభ్యులు,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# ఏనుగు నర్సిరెడ్డి కుటుంబ సభ్యులను పరమార్శించిన మాజీ జడ్పీటీసీ పాశం



నల్గొండ -ఆగస్ట్ 22(సత్య నిష్ట)

తిప్పర్తి మండల పరిదిలోని ఎర్రగడ్డలగూడెం మాజీ సర్పంచ్ ఏనుగు నర్సిరెడ్డి ఇటివల అనారోగ్యంతో చనిపోయారు శనివారం తిప్పర్తి మాజీ జెడ్పిటిసి జిల్లాపరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి ఎర్రగడ్డల గూడెం గ్రామంలో వారి నివాసానికి వచ్చి నర్సిరెడ్డి భార్య జయమ్మ, కుమారుదు వాసుకిరణ్ రెడ్డిలను పరమార్శించి నర్సిరెడ్డి చిత్రపటనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా పాశం రాంరెడ్డి మాట్లాడుతూ సర్పంచ్‌గా నర్సిరెడ్డి గ్రామానికి చేసిన సేవలు మరవలేనివని, పజ్జూరు ఉమ్మడి గ్రామ పంచాయతి పరిది ప్రజలతో కలిసి ఈ ప్రాంత అభివృద్ధి కి పనిచేసి అందరిచేత ప్రశంసలు అందుకున్న గొప్ప వ్యక్తిత్వం కలిగిన వాడని కొనియాడారు . ప్రస్తుత ప్రజాప్రతినిధులు వారి మార్గంలో నడుస్తు పనిచేయ్యాలని సూచించారు . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యల్లాంల సతీష్ రెడ్డి పజ్జూరు సర్పంచ్ మాతంగి హేమలత శోభన్ బాబు , డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట్ల రవిందర్ రెడ్డి,డీసీసీ కార్యదర్శులు షేక్ మోయిజ్ , నలపరాజు శ్రీనివాస్ , తిప్పర్తి మాజీ సర్పంచ్ జాకటి మోషా వెంకటాద్రి పాలెం మాజీ సర్పంచ్ దొంతినేని సౌజన్య నాగేశ్వర్ రావు ఉపసర్పంచ్ సింగం నాగమ్మ సైదులు కాంగ్రెస్ నాయకులు ఏనుగు ఇంద్రసేనా రెడ్డి రాగి మురళి జంజరాల సైదులు కంది శ్రీనివాస్ రెడ్డి గడగోజు సత్యనారాయణ ఏనుగు చలపతిరెడ్డి జంజరాల లక్ష్మణ్ ముస్కు మాధవరెడ్డి కత్తుల శరత్, మండారి అశోక్ పాంపాటి గణేష్ పల్లె నాగారాజు చిత్రపు లింగస్వామి,తదితరులు పాల్గోన్నారు.

# బండిగారి భరత్,భాను ప్రియల ఎంగేజ్ మెంట్‌లో పాల్గొన్న బీసీ జేఏసీ నాయకులు



**భువనగిరి-ఆగస్టు 12( సత్యనిష్ట):** బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు బండిగారి భరత్ భాను ప్రియల ఎంగేజ్ మెంట్ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని దేవి శ్రీ గార్డెన్ లో జరిగిన కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనన్న తో పాటు లింగంగౌడ్ తాటికొండ విక్రమ్ వరికుప్పల మధు తదితరులు పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.